ఉప్పల్ ప్రెస్‌క్లబ్ భవన నిర్మాణానికి సహకారం

మంత్రి శ్రీధర్‌బాబుకు వినతిపత్రం ఇస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

రామంతాపూర్, మే 27: ఉప్పల్ ప్రెస్‌క్లబ్ భవన నిర్మాణానికి తన వంతు తోడ్పాటు అందిస్తానని ఐటీశాఖ మంత్రి, మేడ్చల్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. ఉప్పల్ ప్రెస్‌క్లబ్ సమస్య పరిష్కారానికి సహకారం అందిస్తామని తెలిపారు. ఉప్పల్ ప్రెస్‌క్లబ్ భవన నిర్మాణానికి నిధులు కేటాయించడంతోపాటు జర్నలిస్టుల ఇండ్ల పట్టాల సమస్యల పరిష్కరించాలని కోరుతూ టీయూడబ్ల్యూజే మేడ్చల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం మంత్రిని మంగళవారం రాష్ట్ర సచివాలయంలో కలిశారు. మంత్రి శ్రీధర్‌బాబుతోపాటు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి జర్నలిస్టుల ఇండ్లపట్టాలు, ఇతర అంశాలపై చర్చించారు. ఉప్పల్ ప్రెస్‌క్లబ్ భవన నిర్మాణానికి నిధులు మంజూరుకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజ్, ప్రధాన కార్యదర్శి దొంతుల వెంకట్రామిరెడ్డి, తిరుపతిరెడ్డి, నరోత్తం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రగతి చక్ర పురస్కారాలు

కండక్టర్లు, డ్రైవర్లు,మెకానిక్‌లను సత్కరిస్తున్న డిపో మేనేజర్

మేడ్చల్, మే 27: ఏప్రిల్ నెలలో విధుల్లో మెరుగైన పనితీరును కనబర్చిన ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులకు మంగళవారం ప్రగతి చక్ర పురస్కారాలను అందజేశారు. అత్యధిక ఇన్సెంటివ్ సాధించిన కండక్టర్లు, ఇంధన పొదుపు చేసిన డ్రైవర్లకు, బ్రేక్ డౌన్ లేకుండా బస్సులను నిర్వహించిన మెకానిక్‌లు, శ్రామికులను డిపో మేనేజర్ సుధాకర్ శాలువా, ప్రశంసాపత్రాలతో సత్కరించారు. సికింద్రాబాద్ రీజియన్ అసిస్టెంట్ మేనేజర్ రజిత, అసిస్టెంట్ ఇంజినీర్ జ్ఞానేశ్వర్, మేడ్చల్ డిపో అసిస్టెంట్ మేనేజర్ రామారావు, అసిస్టెంట్ ఇంజినీరు స్నేహలత, సూపరింటెండెంట్ ఎస్.ఎన్.రావు, డిపో సిబ్బంది పాల్గొన్నారు.

చర్లపల్లి డివిజన్ సమగ్రాభివృద్ధికి కృషి

చర్లపల్లి డివిజన్ సమగ్రాభివృద్ధికి నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేపడుతున్నామని జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని ఇందిర గృహ కల్ప కాలనీలో వాటర్ వర్క్స్ అధికారుతో కలిసి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి పర్యటించి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆమె మాట్లాడుతూ.. ఇందిరాగృహకల్ప కాలనీలో తాగునీటి సమస్యలను పరిష్కరించడంతోపాటు డ్రైనేజీ సమస్యలను పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. వాటర్ వర్క్స్ అధికారులు, కాలనీవాసులు పాల్గొన్నారు. – చర్లపల్లి, మే 27

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

కీసర ఉన్నత పాఠశాలల్లో 2000–2001 పదవ తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా జరిగింది. కీసరలోని పగిడిశీల ఫంక్షన్‌హాల్ మంగళవారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరిగింది. అలనాటి జ్ఞానపాలు, మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు. అనంతరం తోటి స్నేహితులు, ఆనాటి ఉపాధ్యాయులతో సరదాగా గడిపారు. – కీసర, మే 27

మహిళలు రాజకీయంగా చైతన్యం కావాలి

మహిళలు సామాజికంగా, రాజకీయ ంగా చైతన్యం కావాలని పలువురు మహిళలు అన్నారు. మంగళవారం నాచారంలో రమా బాయి,స్త్రీవాద రచయిత చలం జయంతి సందర్భంగా నాచారం మహిళా జేఏసీ ఆవిర్భావ సభను ఏర్పాటు చేశారు. జేఏసీ సంస్థల వ్యవస్థాపక అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో డాక్టర్ శిల్పారెడ్డి మాట్లాడుతూ..మెరుగైన సమాజం కోసం అందరూ కృషి చేయాలన్నారు. అన్ని రకాల జేఏసీలను ఏర్పాటు చేసి కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. దళిత జేఏసీ కన్వీనర్ కరాటే శ్రీరామ్, ప్రతినిధులు రాజబాబు,కనకమేడల రాంబాబు, గడ్డం శ్రీను, సిద్ధిక్ సోను, బొడ్డుశివ, చింతల నిర్మలారెడ్డి, పద్మిని తదితరులు పాల్గొన్నారు. – రామంతాపూర్, మే 27

బాసిత్ అభినందనీయుడు

ఘట్‌కేసర్, మే 27:రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించి వారి మన్ననలను పొందిన మండల వ్యవసాయాధికారి బాసిత్ అభినందనీయుడని జిల్లా వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు వెంకట్‌రాంరెడ్డి తెలిపారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ, ఏదులాబాద్ రైతు వేదికలో బదిలీపై మహబూబ్‌నగర్ వెళ్లిన మండల వ్యవసాయ అధికారి ఎం.ఏ బాసిత్‌ను మండల రైతులు, వ్యవసాయశాఖ అధికారులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ అన్నం పెట్టే రైతులకు అనునిత్యం అందుబాటులో ఉండి సేవలు అందించడం ఆయన సేవా తత్వానికి నిదర్శనం అన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి లావణ్య, ఏఈవో జగదీశ్, మంజుల, సహకార సంఘం డైరెక్టర్ ఉదయ్‌కుమార్‌రెడ్డి, రైతులు మల్లేశ్, బస్వయ్య, రాజిరెడ్డి, గోపాల్‌రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఏఓ బాసిత్‌ను సన్మానిస్తున్న ఏడీఏ వెంకట్‌రాంరెడ్డి తదితరులు

పాఠశాల మైదానంలో వాటర్ ట్యాంక్ నిర్మాణం!

స్థలం కేటాయించాలని కలెక్టర్ ఉత్తర్వులు వ్యతిరేకిస్తున్న విద్యార్థులు, స్థానికులు

జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల

పాఠశాల మైదానం

మేడ్చల్, మే 27: పాఠశాల మైదానంలో జల భాండాగారాల నిర్మాణాన్ని విద్యార్థులు, స్థానికులు వ్యతిరేకిస్తున్నారు. ఒకసారి అభివృద్ధి కోసమని స్థలం కేటాయిస్తే ఆట స్థలం కుచించుకుపోతుందని, పాఠశాల కార్యక్రమాలకు అవరోధమని, ఈ ప్రతిపాదనను వెనక్కి తీసుకోవాలని కోరుతున్నారు. మేడ్చల్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను 1956లో స్థాపించారు. దాదాపు 70 ఏండ్ల పాఠశాల చరిత్రలో ఎంతో మంది ఇక్కడ చదివిన వారు దేశ, విదేశాల్లో స్థిరపడ్డారు. మరెంతో మంది క్రీడాకారులుగా ఎదిగారు. అప్పట్లో మేడ్చల్ ప్రాంతంలో విద్యాభివృద్ధికి దాతలు స్థలాన్ని కేటాయించారు. విశాలంగా ఉన్న పాఠశాల మైదానంలో మండల, జోనల్, జిల్లా స్థాయి క్రీడలు, క్రీడాకారుల ఎంపిక శిబిరాలు జరుగుతున్నాయి. ఇంతటి ప్రాధాన్యత ఉన్న ఈస్థలంలో జల భాండాగారాల నిర్మాణానికి స్థలాన్ని కేటాయించాలని నిర్ణయం తీసుకోవడం చర్చనీయాంశంగా మారింది.

కలెక్టర్ ఉత్తర్వులు

మేడ్చల్ పట్టణంలోని నివాస గృహాలకు నీటి సరఫరా కోసం కేంద్రం అమృత్ 2.0 పథకం కింద ఐదు ఓహెచ్‌ఆర్‌ఎస్(భూఉపరిత జల భాండాగారం)లు మంజూరయ్యాయి. ఇప్పటి వరకు మూడు జల భాండాగారాల నిర్మాణాన్ని ప్రారంభించారు. మరో రెండింటిని గ్రౌండింగ్ చేయాల్సి ఉన్నది. స్థల ఎంపికలో జాప్యం జరగడంతో ఆ భాండాగారాల నిర్మాణం ప్రారంభంకాలేదు. అయితే అధికారులు మిగిలిన రెండింటి కోసం ఎంపీపీ కార్యాలయ ఆవరణ, జిల్లా పరిషత్ బాలుర పాఠశాల మైదాన స్థలాన్ని ఎంపిక చేశారు. ఎంపిక చేసిన ఎంపీపీ కార్యాలయ ఆవరణలో 1300 గజాల స్థలాన్ని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 800 గజాల స్థలాన్ని కేటాయించాలని కోరుతూ కలెక్టర్ తాసీల్దారుకు ఈనెల 22వ తేదీన ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో రెవెన్యూ అధికారులు స్థల పరిశీలన చేశారు.ఈ విషయం తెలుసుకున్న విద్యార్థులు, స్థానికులు ఈ నిర్ణయంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇందుకు అధికారులు సమాధానమిస్తూ కలెక్టర్‌ను వెళ్లి కలవాలని సూచించారు.

క్రీడలకు ఆటంకం

పాఠశాల మైదానంలోని స్థలాన్ని కేటాయిస్తే భవిష్యత్‌లో విద్యార్థులకు ఇబ్బందులు ఎదురవుతాయని, మైదాన స్థలం కుచించుకుపోయి క్రీడలకు ఆటంకం ఏర్పడుతుందని, విద్యార్థులకు రక్షణ లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

'నన్ను కాపాడుకోండి ప్లీజ్'

వైరల్‌గా మారిన లేఖ

పాఠశాల మైదానంలో ఓహెచ్‌ఆర్‌ఎస్ నిర్మాణాన్ని స్థలాన్ని కేటాయించారని ప్రచారం జరగగానే జారీ అయిన ఓ లేఖ వైరల్‌గా మారింది. సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతూ చర్చనీయాంశంగా మారింది. 'నన్ను కాపాడుకోండి' అని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తన ఆవేదనను వ్యక్తం చేస్తున్నట్టు లేఖను విడుదల చేశారు. ప్రియమైన మేడ్చల్, పరిసర ప్రాంత ప్రజలారా.. అంటూ ప్రారంభమైన లేఖలో పాఠశాల ఎప్పుడు ప్రారంభించింది.. రెవెన్యూ అధికారులు పరిశీలించింది, కేటాయించిన స్థలం తదితర విషయాలను ప్రస్తావిస్తూ ట్యాంకు నిర్మాణం జరిగితే పాఠశాల ఆస్తిత్వానికే దెబ్బ అని, పిల్లలకు భద్రత ఉండదని, పాఠశాలకు సంబంధించిన నిర్మాణాలను అవకాశం ఉండదన్నారు.'నన్ను కాపాడండి ప్లీజ్.. మీరు గతంలో నా ఒడిలో చదువుకున్న కృతజ్ఞతతో నన్ను నన్నుగా ఉంచడానికి ప్రయత్నించండి దయచేసి.. ఒక్కసారి జిల్లా కలెక్టర్ గారిని సంప్రదించి నా బాధను వివరిస్తే కచ్చితంగా ఆ నిర్ణయాన్ని విరమించుకుంటారు.. ఇక ఉంటాను' అని లేఖలో పేర్కొన్నారు.

కాలుష్యం నుంచి కొల్తూర్ గ్రామాన్ని కాపాడాలి

గ్రామస్తుల ఆందోళన

కొల్తూర్‌కు వస్తున్న కలుషిత రసాయన నీటిని చూపిస్తున్న గ్రామస్తులు

శామీర్‌పేట, మే 27: కలుషిత రసాయన వ్యర్థాల నుంచి కొల్తూర్ గ్రామాన్ని, ప్రజలను కాపాడాలని గ్రామస్తులు కోరారు. మూడుచింతలపల్లి మండలం కొల్తూర్ గ్రామస్తులు జీనోమ్ వాలీ వ్యర్థాల నుంచి తమ గ్రామాన్ని కాపాడాలని కోరుతూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జీనోమ్‌వాలీ పరిధిలోని తుర్కపల్లి, కొల్తూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన పరిశ్రమల నుంచి రసాయన వ్యర్థ జలాలతో నీటి కాలుష్యం, భూమి కాలుష్యంతో పాటు ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. పారిశ్రామిక వాడ నుంచి కంపెనీల యాజమాన్యం పటేల్ కుంటలోకి పరిశ్రమల వ్యర్థాలను వదులుతున్నారని ఆరోపించారు. ఆ నీరు కాలువ ద్వారా పెద్ద చెరువులోకి వస్తున్నాయని, నీటి ప్రవాహంతో కాలువ పరిసర ప్రాంతాల ఇండ్లలో దుర్వాసన వేదజల్లుతుందన్నారు. దీంతో ప్రజలు తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారని తెలిపారు. ఇదే కాకుండా పటేల్‌కుంటకట్టను ఓ కంపెనీ యాజమాన్యం సగం వరకు తొలగించి నిర్మాణాలు చేపడుతుందని, ఆ విషయంపై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పట్టించుకుని కొల్తూర్ గ్రామాన్ని, ప్రజలను కాపాడాలని కోరారు. కొండ నర్సింలు, సురేశ్, బైండ్ల నర్సింలు, బి.ఆంజనేయులు, వెంకటేశ్‌గౌడ్, పాండు, రమేశ్, శేఖర్, లక్ష్మయ్య, రాజు, జహంగీర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తాం

కార్పొరేటర్ సబితా కిశోర్

మల్కాజిగిరి, మే 27: ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని వెంకటాపురం డివిజన్ కార్పొరేటర్ సబితాకిషన్ అన్నారు. మంగళవారం వెంకటాపురంలో రూ.14లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును కార్పొరేటర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సబిత కిశోర్ మాట్లాడుతూ..గుంతలు పడిన రోడ్లకు యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేస్తామన్నారు. అధికారులతో కాలనీ రోడ్లను సర్వే చేయించి అవసరమైన సీసీ రోడ్లను వేయిస్తామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ప్రకాశ్‌గౌడ్, విజయశేఖర్, మోసిన్, మురళీగౌడ్, జమేదార్, నర్సింగ్, ఫరీద్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఘట్‌కేసర్‌లో దంచికొట్టిన వాన

ఘట్‌కేసర్, మే 27: ఘట్‌కేసర్ పట్టణంతోపాటు మున్సిపల్ పరిధిలోని పలు గ్రామాల్లో మంగళవారం సాయంత్రం వాన దంచికొట్టింది. గాలిదుమారం, ఉరుములు, మెరుపులతో కూడిన కుండపోత వర్షం కురిసింది. దీంతో పట్టణంలోని రోడ్లపై వరద నీరు పారడంతో పాటు డ్రైనేజీలు పొంగిపొర్లాయి. వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. గాలి వానకు చెట్లు విరిగిపడుతాయోనని ప్రజలు భయాందోళనలకు గురయ్యారు. ఎడతెరపి లేకుండా 2గంటలు వర్షం కురిసింది.

ఘట్‌కేసర్ మున్సిపల్ కార్యాలయంగా ఎంపీడీవో కార్యాలయం

నేటి నుంచి సేవలు ప్రారంభం

ఘట్‌కేసర్, మే 27: ఘట్‌కేసర్ మండల పరిషత్ కార్యాలయం నేటి నుంచి ఘట్‌కేసర్ పురపాలక సంఘం కార్యాలయంగా సేవలు అందుబాటులోకి రానున్నందున మున్సిపల్ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఘట్‌కేసర్ మండల పరిధిలోని గ్రామాలన్ని పురపాలక సంఘంలో విలీనం అయినందున మండల పరిషత్ కార్యాలయాన్ని ఎత్తివేసి ఉద్యోగులు, సిబ్బందిని వివిధ శాఖలకు బదిలీ చేశారు. దీంతో మండల పరిషత్ భవనం ఖాళీ ఏర్పడింది. ఆ భవనాన్ని మున్సిపల్‌శాఖ గతంలోనే స్వాధీనం చేసుకున్నది. ప్రస్తుత మున్సిపల్ కార్యాలయం పట్టణ నడిబొడ్డున ఉన్నందున మున్సిపల్ పరిధిలోని గ్రామాల ప్రజలకు అసౌకర్యంగా ఏర్పడింది. దీంతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిగణనలోకి తీసుకున్న ఘట్‌కేసర్ మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్ భాస్కర్‌రెడ్డి ఖాళీగా ఉన్న మండల పరిషత్ భవనాన్ని మున్సిపల్ కార్యాలయంగా మార్చారు. కార్యాలయంలో ఆయా శాఖల అధికారులు, కార్యాలయ సిబ్బందికి గదులు కేటాయించారు. పౌర సేవలతోపాటు ప్రజలకు సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేశారు. బుధవారం నుంచి ప్రజలకు ఈ కార్యాలయం నుంచే సేవలు అందించనున్నట్లు ఆయన తెలిపారు. నూతన మున్సిపల్ కార్యాలయం భవనానికి రంగులు వేసి ముస్తాబు చేశారు. పట్టణ ప్రజలతోపాటు విలీన పంచాయతీల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనిఇన్‌చార్జి కమిషనర్ భాస్కర్‌రెడ్డి కోరారు.

వాహనాల తనిఖీల్లో జాగ్రత్తగా ఉండాలి

మేడ్చల్‌లో చెక్‌పోస్ట్‌ను సందర్శించిన డీసీపీ కోటిరెడ్డి

మేడ్చల్ పోలీస్‌స్టేషన్‌లో సిబ్బందితో సమీక్షా సమావేశంలో డీసీపీ కోటిరెడ్డి

మేడ్చల్, మే 27:వాహనాలు తనిఖీ చేసే సమయంలో, పెట్రోలింగ్ సమయంలో సిబ్బంది జాగ్రత్తగా ఉండాలని మేడ్చల్ డీసీపీ కోటిరెడ్డి అన్నారు. మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన వాహన తనిఖీ కేంద్రాన్ని(చెక్‌పోస్ట్)ను మంగళవారం ఆయన ఏసీపీ శంకర్‌రెడ్డితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులు, సిబ్బందికి సూచనలు చేశారు. ఇటీవల శంషాబాద్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో పెట్రోలింగ్ వాహనంపైకి లారీ దూసుకువచ్చి ఓ కానిస్టేబుల్ ప్రాణాలు కోల్పోగా, మరో ముగ్గురు తీవ్రగాయాలపాలైన ఘటన జరిగిన నేపథ్యంలో జాగ్రత్తగా ఉండాలన్నారు. అనంతరం మేడ్చల్ పోలీస్‌స్టేషన్ సందర్శించిన విధులు నిర్వహిస్తున్న సిబ్బంది సంఖ్య, క్రైం రేట్, కేసుల నమోదు, సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు. బక్రీద్ పండగ సమీపిస్తున్నందున ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సమావేశంలో మేడ్చల్ ఏసీపీ శంకర్‌రెడ్డి, సీఐ సత్యనారాయణ, డీఐ కృష్ణ ప్రసాద్, ఎస్సైలు అశోక్, శ్రీనివాస్, మన్మథ్‌రావు, అనిత, సిబ్బంది పాల్గొన్నారు.

పేదలకు వాసవి మిత్ర మండలి చేస్తున్న కృషి హర్షణీయం

అన్నప్రసాద వితరణను ప్రారంభిస్తున్న ఆనంద్‌బాబు తదితరులు

చర్లపల్లి, మే 27:పేద ప్రజల సంక్షేమానికి వాసవి మిత్ర మండలి చేస్తున్న కృషి హర్షణీయ మని విశిష్ట జ్యువెలర్స్ చైర్మన్ పలబట్ల ఆనంద్‌బాబు పేర్కొన్నారు. చర్లపల్లి డివిజన్ పరిధి,ఈసీఐఎల్ చౌరస్తాలోని సాయిబాబా ఆలయం వద్ద మేడ్చల్ జిల్లా వాసవి మిత్ర మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమావాస్య అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం పేద వృద్ధురాలు మాలే వరమ్మ, కొండూరి విజయ, తోడుపునూరి ఉమారాణి, పగకంటి కమలమ్మలకు ఆర్థిక సాయం అందజేశారు. వాసవి మిత్ర మండలి ప్రధాన కార్యదర్శి రెబెల్లి శ్రీనివాస్, కోశాధికారి తిరుమలేశ్, కార్యనిర్వాహక కార్యదర్శి గంప కృష్ణ, ప్రతినిధులు ఆశోక్, చక్రపాణి, నాగేశ్వర్‌రావు, తాటి శ్రీనివాస్, నవీన్, సంతోష్, అమర్ కృష్ణ, శ్రీధర్, ఆంజనేయులు, శ్రీనివాస్‌గుప్తా, బల్లి శ్రీధర్, శ్రీనివాస్, శివ, కైలాసం, రమేశ్, భగవాన్, ముత్యాలు, పెద్ది శ్రీనివాస్, తారకేశ్వర్, జగదీశ్, ఈశ్వర్, మురళి, నవీన్, అనుముల నర్సింహ, శెట్టి రామలింగయ్య పాల్గొన్నారు.

టైం టెక్నో కంపెనీ ఎదుట ఆందోళన

మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని టైమ్ టెక్నో కంపెనీ కార్మికులు సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం పని గంటలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ కంపెనీ గేట్ ముందు ఆందోళన చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు అశోక్ మాట్లాడుతూ.. కంపెనీలో 8గంటల పని విధానం కొనసాగించాలని, 12గంటలు పని చేయాలని ఒత్తిడి చేయడం సరికాదన్నారు. కంపెనీలో ఉన్న పరిస్థితుల దృష్ట్యా 12 గంటలు పని చేయడం సాధ్యం కాదన్నారు. కాగా, సీఐటీయూ నాయకులు, కార్మికులతో యాజమాన్యం చర్చలు జరిపింది. చర్చలు ఫలప్రదం కాకపోవడంతో బుధవారం తిరిగి చర్చలు జరుపుతామని అశోక్ తెలిపారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ నరేశ్, కంపెనీ కార్మికులు పాల్గొన్నారు. – మేడ్చల్, మే 27

వీధిలైట్ల ఏర్పాటులో మున్సిపల్ అధికారులు విఫలం

కీసర, మే 27: దమ్మాయిగూడ మున్సిపాలిటీలో విలీనమైన గ్రామాల్లో అభివృద్ధిని పూర్తిగా మర్చిపోయారని బీఎస్పీ మేడ్చల్ అసంబ్లీ అధ్యక్షులు బోడ జంగయ్య కమిషనర్‌కు వినతిపత్రాన్ని అందించారు. మంగళవారం దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ నాగమణిని మేడ్చల్ అసెంబ్లీ అధ్యక్షులు బోడ జంగయ్య, అసంబ్లీ కార్యదర్శి మస్కె హనుమంతరావు కలిసి విలీన గ్రామాల్లో అభివృద్ధి పనులు పూర్తిగా ఆగిపోయాయని, దాంతోపాటు వీధిలైట్ల నిర్వహణ సరిగాలేదని రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. కమిషనర్ స్పందించి ఆగిపోయిన అభివృద్ధి పనులను పూర్తి చేస్తామని, వీధిలైట్ల విషయంలో తగిన చొరువ చూపి త్వరలోనే మరమ్మతు పనులు చేయిస్తామని హామీ ఇచ్చారు.

చిలుకానగర్ ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి కృషి

ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

యోగితా రాణాను కలిసి సమస్యలు వివరిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

రామంతాపూర్, మే 27:చిలుకానగర్ ప్రభుత్వ పాఠశాలలో అదనపు తరగతి గదుల కోసం, నూతన భవనం ఏర్పాటు కోసం ఎడ్యుకేషన్ ప్రిన్సిపాల్ సెక్రెటరీ యోగితా రాణాను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు.అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణం కోసం స్కూల్ డైరెక్టర్ ఆఫ్ ఎడ్యుకేషన్ నర్సింహారెడ్డిని గతంలో కలవగా నూతన భవనం ఏర్పాటు కోసం నిధుల మంజూరుకు ప్రతిపాదనలు ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. అదనపు తరగతి గదులు లేక విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. అనంతరం స్థానిక కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ.. అదనపు తరగతి గదుల నిర్మాణం కోసం వెంటనే నిధుల మంజూరు ఇవ్వాలని కోరినట్లు కార్పొరేటర్ తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుడిని పరామర్శించిన ఎమ్మెల్యే

ఉప్పల్: ఇటీవల మోకాళ్ల ఆపరేషన్ చేయించుకున్న బీఆర్ఎస్ పార్టీ నాచారం డివిజన్ మాజీ అధ్యక్షుడు మేకల ముత్యంరెడ్డిని ఇంటికెళ్లి మంగళవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పరామర్శించారు. మల్లాపూర్ కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి, నాయకులు గంధం నాగేశ్వర రావు పాల్గొన్నారు.

మెరుగైన యాజమాన్య పద్ధతులు పాటించాలి

కార్యక్రమంలో పాల్గొన్న వ్యవసాయ శాస్త్రవేత్తలు

మేడ్చల్ కలెక్టరేట్, మే 27:సాగులో మెరుగైన యాజమాన్య పద్ధతులు పాటించాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులకు సూచించారు. మంగళవారం నాగారంలో నిర్వహించిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమంలో డాక్టర్ (శ్రీదేవి, డాక్టర్ సందీప్‌కుమార్, విక్రమ్, నిహారిక, మాధవీత, ఏవో మాధవీలత, ఏఈవో రాజ్‌కుమార్ తదితరులు పాల్గొని సాగుపై అవగాహన కల్పించారు. నాణ్యమైన విత్తనం, పంట సస్యరక్షణలో జిగురు అట్టలు, లంగా కర్షక బుట్టల ప్రాముఖ్యతను వివరించారు. నీటి యొక్క ప్రాముఖ్యత, దాన్ని ఒడిసిపట్టుకునే విధానాలు, వంపుకి అడ్డంగా దుక్కి దున్నడం వల్ల కలిగే లాభాలు, యూరియా అధికంగా వాడకం వల్ల వచ్చే వ్యాధులు, హానికర పురుగుల గురించి వివరించారు. భూసార పరీక్ష చేయించుకొని, భూమిలో ఉన్న సారానికి అనుగుణంగా పంటలను సాగు చేయాలని, ఎరువులను వాడాలని సూచించారు.

సులభ్ కాంప్లెక్స్ నిర్వహణకు మార్చాలి

మేడ్చల్, మే 27: మేడ్చల్ పట్టణంలో గ్రంథాలయం పక్కన ఉన్న సులభ్ కాంప్లెక్స్ నిర్వహణను చాకలి కులానికి చెందిన వారికి కాకుండా మేదరి కులానికి చెందిన వారికి అప్పగించాలని కోరుతూ రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు తోట రాజు మున్సిపాలిటీ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించారు. మేదరి కులానికి చెందిన వారిలో ఎంతో మంది నిరుపేదలు ఉన్నారన్నారు. ప్రస్తుతం సులభ్ కాంప్లెక్స్ నిర్వహిస్తున్న వ్యక్తి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వం ఉద్యోగం కూడా ఉందని తెలిపారు. నిరుపేదలకు అప్పగిస్తే వారికి ఉపాధికి తోడ్పాటు నిచ్చినట్టు అవుతుందని కోరారు.

పేకాట స్థావరంపై దాడి

మేడ్చల్, మే 27: పేకాట స్థావరంపై సోమవారం రాత్రి శామీర్‌పేట పోలీసులు దాడి చేసి, భారీగా నగదు, సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. శామీర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉన్న సెలబ్రిటీ ఉన్న ఓ విల్లాలో పేకాట ఆడుతున్నట్టు వచ్చిన సమాచారంతో పోలీసులు దాడి చేశారు. ఈ దాడిలో పట్టుబడిన 14మందిలో ప్రముఖులు ఉన్నట్టు తెలిసింది. రూ.6లక్షల నగదుతోపాటు నాలుగు కార్లు, ఖరీదైన సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నట్టు సమాచారం. ఈ ఘటనకు సంబంధించిన వివరాల కోసం పోలీసులను సంప్రదిస్తే స్పందించలేదు.

అభివృద్ధిని అడ్డుకుంటున్నారని కార్పొరేటర్ ఇంటి ఎదుట ఆందోళన

రామంతాపూర్ ఇందిరానగర్ కార్పొరేటర్ ఇంటి ముందు ధర్నా చేస్తున్న బాలకృష్ణానగర్ వాసులు

రామంతాపూర్,మే 27: అభివృద్ధి చేస్తామంటూ గొప్పలు చెప్పి అధికారంలోకి వచ్చిన నాయకులు ఆధిపత్యం కోసం డివిజన్‌లో తాను చెప్పిందే నడువాలి అనుకుంటున్న నాయకులకు సొంత పార్టీ నాయకుల నుండే ఎదురీత ప్రారంభమైంది. పనులకు నిధులు మంజూరు చేయాలంటూ నాయకుల చుట్టు చెప్పుల రిగే వరకు తిరిగితేనే పనులు మంజూరు అవ్వడం కష్టం, అలాంటిది, మంజూరు అయిన పనులను ప్రారంభించకపోగా అడ్డుకోవడం విడ్డూరంగా ఉందని కాలనీవాసులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. రామంతాపూర్ డివిజన్‌లోని బాలకృష్ణానగర్ కాలనీ ఇటీవల మంజూరైన రూ.72లక్షల డ్రైనేజీ పైప్‌లైన్‌ను బీజేపీ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్‌రావు అడ్డుకుంటున్నారని ఆరోపిస్తూ మంగళవారం సొంతపార్టీ నాయకులు రామ